

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
సోమవారం 18, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కందాళ రాకతో
# కదిలొచ్చిన కార్యకర్తలు

- నేను మీతోనే ఉంటాను..
- మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా: కందాళ



పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

**గెలుపు ఓటములు** సహజం.. పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది మనం.. ప్రజల తీర్పును గౌరవించి వారికి మరింత అందుబాటులో ఉందాం.. ప్రజలకు మరింత చేరువకావాలి, కొత్త ప్రభుత్వంకు కొంత సమయం ఇద్దాం.. అని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు సమీక్ష సమావేశం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికలలో గెలుపు ఓటములు సర్వ సాదారణమని తెలిపారు. ఐదేండ్లుగా ప్రజలకు అనేక సేవలు అందించామన్నారు. ప్రజల తీర్పును శిరసా వహించాల్సిందే. జీవితంలో గెలుపు ఓటమి సర్వ సాధారణం. కొత్త ప్రభుత్వం కు కొంత సమయం ఇద్దాం. గొడవలకు తగాదాలకు దూరంగా ఉండాలి.పార్టీ విజయం కోసం పని మిగతా 2లో..

## సాధారణ ప్రసవాలు జరిగేలా
# కృషి చేయండి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



ఖమ్మం, డిసెంబర్ 17, కెరటం న్యూస్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులలో పేషెంట్లకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాలింతలతో మాట్లాడి వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేషంట్లకు పెట్టే భోజనం అందుతున్నది, ఎలావుంది, వైద్యులు, సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులతో మాట్లాడి, సేవలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మిగతా 2లో..



## అభివృద్ధి కార్యక్రమాల అలసత్వంపై
# మంత్రి తుమ్మల గరం

భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి

భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ మిగతా 2లో..

# వేడుకలా బేబీ షవర్ పార్టీ..

- మాతృశ్రీ సంతాన సాఫల్యకేంద్రం ఆధ్వర్యంలో పార్టీ అదుర్స్..
- ఘనంగా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం
- మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్ర వ్యవస్థాకులు డా.వీరేశ్వర్ బండ్లకు ఘన నివాళులు...
- ముఖ్య అతిథులుగా పలువురు ప్రముఖులు హాజరు...
- తరలివచ్చిన 300మందికి పైగా సంతానం పొందిన దంపతులు

5లో



## కందాళ రాకతో

# కదిలొచ్చిన కార్యకర్తలు



(మొదటిపేజీ తరువాయి..)

చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాధాలు. వేలాది మంది ఓటర్లు మనకు ఓట్ల ద్వార మద్దతు తెలపడం జరిగిందని, వారికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బూత్ ల వారిగా తగ్గిన ఓట్లపై అడిగి తెలుసుకున్నారు.

**కందాళ రాకతో కదిలొచ్చిన కార్యకర్తలు..**

ఆదివారం ఖమ్మం శ్రీ సాయి గణేష్ నగర్ కు వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కలిసేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు, కందాళ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఇటీవల ఎన్నికల్లో ఓటమి చవి చూడటంతో కార్యకర్తలు మనస్థాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన రాకతో ఆయనతో కలిసి సమావేశంలో పాల్గొనేందుకు పాలేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు అనేకమంది తరలివచ్చి కందాళపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

## సాధారణ ప్రసవాలు జరిగేలా

# కృషి చేయండి



(మొదటిపేజీ తరువాయి..)

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్, విధులందు సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు ఎక్కువగా వస్తారని, మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత నిచ్చి, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కమ్మ కులం తలవంచే పనిచేయను

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కమ్మ జాతి చరిత్ర గర్వ కారణమని, పౌరుషం దాతృత్వం కలిగిన కమ్మ జాతి దేశం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన శ్రీ సీతారామ కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్మాణం చేసిన నూతన వసతి గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కమ్మ జాతికి ఎవరి దయ దాక్షిణ్యాలు అవసరం లేదని, తల వంచే జాతి కాదని, నేలను నమ్ముకున్న జాతి కమ్మ జాతి అని అన్నారు. ఏ రంగంలో చూసినా కమ్మ జాతి ఇతర కులాల అభివృద్ధిలో పాటు పడతామని, కమ్మ కులం తల వంచే పని చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో మంత్రి పదవి దక్కిందన్నారు. శ్రీ రాముడు నడయాడిన పుణ్య భూమి అభివృద్ధికి తన జీవితం అంకితం చేస్తానన్నారు. ఉగాది నాటికి రెండో వారధి పూర్తి చేస్తామన్నారు. తన రాజకీయ లక్ష్యం.. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, పొట్ల నాగేశ్వరరావు, కొండబాల, తాళ్లూరి పంచాక్షరయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ప్రజాభవన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సెలబ్రేషన్ కమిటీ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్ట మొదటి పండుగ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరగాలన్నారు. ప్రజల సంపద ప్రజలకు పంచడంలో భాగంగా పేద కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా గిఫ్ట్ ప్యాక్ ల పంపిణీ, విందును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈనెల 22న ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రిస్మస్‌ను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలనే ఆలోచనతో పేదలకు ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్‌లు (దుస్తులు) పంపిణీ చేస్తోందని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జీహెచ్ఎంసి పరిధిలోని 200 ప్రాంతాల్లో 500 మందికి, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి మందికి చొప్పున గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేయడంతో పాటు విందు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహణ యాక్షన్ ప్లాన్ గురించి మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పేద క్రైస్తవులకు పంపిణీ చేసే గిఫ్ట్ ప్యాక్ దుస్తుల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలోఎంసీహెచ్ఆర్డీ అడిషనల్ డైరెక్టర్ బీఎం ఎక్కా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ కాంతి వెస్లీ, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల అలసత్వంపై

# మంత్రి తుమ్మల గరం

(మొదటిపేజీ తరువాయి..)

రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్‌హెచ్ఈఈ యుగంధర్, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాతీర్పును గౌరవించండి

**- ప్రతిపక్షాలను టార్గెట్ చేయకండి**
**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

గార్ల, కెరటం న్యూస్ ప్రతినిధి



ప్రజా తీర్పును గౌరవించండి.. ప్రజలు గెలిపించారన్న అహంతో ప్రతిపక్షాలను టార్గెట్ చేసి హింసకు పాల్పడకండి.. ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి చేయడానికి, ప్రతిపక్ష పార్టీల నాయకులను హింసించడానికి కాదు అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ బీఆర్ఎస్ పార్టీ గార్ల మండల నాయకుడిని పరమార్శించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 13 తారీకున గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో గార్ల మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మాలోత్ రమేష్ (గిరి) రాజస్థాన్ హోటల్లో టీ తాగేందుకు వెళ్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అకారణంగా దాడి చేశారు, విషయం తెలుసుకున్న బానోత్ హరిప్రియ నాయక్ ఆదివారం మాలోత్ రమేష్ గారిని వారి గృహంలో కలిసి పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు భయపడవద్దని మీ అందరికీ అండగా నేను, మన పార్టీ అండగా ఉంటుందని, నిందితులకు సరైన శిక్ష పడేలా పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, తాతా గణేష్, గార్లబి1 ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మర్రిగూడెం ఆలయ కమిటీ చైర్మన్ అమర్ చంద్ గార్ల మండల పార్టీ నాయకులు గాజుల గణేష్, భూక్య వినోద్, శివాజీ, జాంబ నాయక్, పడిత్య నాయక్, బీరవెల్లి లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్, తాళ్లూరి రవీందర్, చంటి, బోడ దేవేందర్, నాగేశ్వరరావు, సోషల్ మీడియా ప్రతినిధి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, మాలోత్ బన్సీలాల్, తదితరులు ఉన్నారు.

## దేశ విద్యారంగ పరిరక్షణకు
# జనవరి 12న ఛలో పార్లమెంట్

**విపి సాను, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు**



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు డిసెంబర్ 17,18 తేదీల్లో రెండు రోజులు పాటు ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు విపి సాను, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల ప్రారంభ సభలో విపి సాను మాట్లాడుతూ దేశంలో విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ చదువు,అందరికీ ఉపాధి కల్పించాలని, జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావాజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరిస్తున్నా రనీ అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకా ల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్య మంతో సంబంధం లేని హెగ్డే వార్, విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దు బారుస్తున్నారని అన్నారు. ఎన్ ఎన్ టిఏ వంటి సంస్థలను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ ద్వారా నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు.

**నూతన ప్రభుత్వం విద్యార్థులు ఆకాంక్షలు నెరవేర్చాలి: టి.నాగరాజు, (ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి)**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 7800 కోట్ల రూపాయలు ఉన్నాయనీ, సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే నియంతృత్వ పోకడలకు పోతే విద్యార్థులు సరైన రీతిలో స్పందించి తీరుతారని హెచ్చరించారు. ఈ సమావేశాలలో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుడుం ప్రవీణ్, సుధాకర్, కేంద్ర కమిటీ సభ్యురాలు మమత,రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, శ్రీకాంత్ వర్మ, సంతోష్, శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వనం రాజు, బుర్ర వీరభద్రం, దాసరి ప్రశాంత్, అశోక్ రెడ్డి, ప్రశాంత్ ,శంకర్ పాల్గొన్నారు.

## సీసీఐ కొనుగోళ్ళకు
# స్వల్ప విరామం

**- స్థలం లేక మూడు రోజులపాటు కొనుగోళ్ళు బంద్**

ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ వారి పత్తి కొనుగోళ్లు అధికం అయి మిల్ స్థలం పూర్తిగా నిండినందున సీసీఐ వారి కోరిక మేరకు సోమవారం, మంగళవారం, బుధవారం సీసీఐ వారు పత్తి కొనుగోలు నిలిపివేసినట్టు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి ఈ. నరేష్ కుమార్ వెల్లడించారు. స్థలం లేకపోవడంతో సీసీఐ తాత్కాలిక విరామం ప్రకటించిందన్నారు. తిరిగి గురువారం నుంచి సీసీఐ వారు పత్తి కొనుగోలు చేస్తారనీ, రైతు సోదరులు గమనించాలని స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి సూచించారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి 20460.15 క్వింటాళ్ల పత్తిని 803 రైతుల నుండి పత్తి కొనుగోళ్ళు చేశామన్నారు. 9 వరకు పత్తి అమ్మిన రైతులకు నగదును వారి బ్యాంకు ఖాతాలకు జమచేసినట్టు స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి నరేష్ కుమార్ వెల్లడించారు.





# పలు శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మమత రోడ్ లో ఆదివారం రాత్రి జరిగిన అయ్యప్ప స్వాముల పడిపూజ లో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రి పొంగులేటిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకకు మంత్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# భగవద్గీత శ్లోక పోటీలలో భరత్ విద్యార్థుల ప్రతిభ

మధిర, కెరటం న్యూస్



మధిర కెరటం న్యూస్, డిసెంబర్ 16: మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన భగవద్గీత శ్లోక పోటీలలో మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ,తృతీయ ప్రోత్సాహక బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన అన్విత,జాహ్నవి,తపస్వి,సంగీత తదితర విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు,పద్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో రోడ్డు బాగు చేసుకున్న ఆటో డ్రైవర్లు

మధిర, కెరటం న్యూస్

మధిర కెరటం న్యూస్, డిసెంబర్ 16: మధిర మండలం మాటూరు నుంచి మర్లపాడు వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల గా ఏర్పడి ఆటోలు ఇతర వాహనాలు తిరగటానికి వీలు లేకుండా ఉన్న గుంటలను ఈరోజు సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు ఆర్థిక సహాయంతో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ వాళ్లు గుంతల పూడ్చి రహదారిని బాగు చేయడం జరిగింది.





# చిన్నారిని ఆశీర్వధించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

తల్లాడ-కెరటం న్యూస్:

మండల పరిధిలోని అంజనపురం గ్రామానికి చెందిన తిరుమలగిరి సురేష్-ఉమ గార్ల కుమార్తె అన్న ప్రాసన వేడుకలో చి"జేశ్వేన్ ఆశీర్వదించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోట రాంబాబు

ఎర్రుపాలెం-కెరటం న్యూస్:

మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో శీలం వెంకటేశ్వరరెడ్డి గారి కుమార్తె శ్రీలక్ష్మి, గౌతమ్ రెడ్డి ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కర సందీప్ రెడ్డి, జాన్ పాషా, బాజీ, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్సు సౌకర్యం మాకొద్దు

ఖమ్మం రూరల్-కెరటం న్యూస్:

మహిళా సాధికారతకు ఖమ్మం జిల్లాలోని కొందరు ఆదర్శ మహిళా ఉపాధ్యాయులు సరైన నిర్వచనం పలికారు. ఫ్రీ గా దొరికితే చాలు ఏదైనా సరే వాడేద్దాం అనే చోటనే స్వచ్ఛందంగా ఫ్రీ బస్సు టికెట్ సర్వీసును వాడుకోకుండా, ఈ అవకాశాన్ని పేదలకే వదిలేసి తాము టికెట్ తీసుకుని ప్రయాణించాలని నిర్ణయించారు ఈ ఆదర్శ ఉపాధ్యాయులు. ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ఈరోజు కాంప్లెక్స్ మీటింగ్ లో లంచ్ తర్వాత కలిసి ఫ్రీ బస్సు, ఫ్రీ టికెట్ మనం వాడొకోవద్దని డిసైడ్ అయ్యారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని వృద్ధులకు, కాలేజీ పిల్లలకు ఒదిలేద్దామని నిర్ణయించారు. తద్వారా టీ ఎస్ ఆర్టీసీ భవిష్యత్తు కోసం ఇంకా పలువురు ఆటో కార్మికులకు ఉపాధినిస్తూ వారి కుటుంబాలకు సాయంగా ఉందామని ప్రతినభూనారు. మహిళా ఉపాధ్యాయుల నిర్ణయం ప్రశంసనీయమని పలువురు కొనియాడారు.



# నూతన ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధికి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి

## బోడేపూడి వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు

వైరా, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్య వైద్యం ఉపాధి కి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రతి నేల మూడోవ ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగే వైద్య శిబిరం విజయవంతం గా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ భారవి బొంతు రాంబాబు మాట్లాడుతూ విద్య వైద్యం ఉచితం గా ప్రజలకు అందాల్సిన అవసరం ఉందని విద్య రంగం లో అసమానతలు సమాజం పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని అన్నారు , కార్పొరేట్ విద్య వలన సేవ దృక్పథం కంటే వ్యాపార దృక్పథం సమాజం లో పెరిగింది అని అన్నారు, రానున్న బడ్జెట్లో విద్య వైద్యం కు అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అన్నారు, డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు పిల్లలు మర్రి సుబ్బారావు ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత మాదినేని రజినీ,అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు,శీలం నారాయణ రెడ్డి, పానుగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ,మల్లెంపాటి ప్రసాద్, ఉదయ్, మందడపు నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను పునరుద్ధరించాలి

## మెగా డి.యస్.సి.ని సత్వరం ప్రకటించాలి: మహబూబ్ అలీ విజ్ఞప్తి..



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల్ని ప్రజాస్వామ్యతంగా చర్చించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు గాను ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ని సత్వరం ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ షేక్ మహబూబ్ అలీ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేడు జీవీ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ "నూతన ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, శ్రామిక ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని, పిఆర్సీని సాధ్యమైనంత త్వరగా ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న బిల్లుల్ని విడుదల చేయాలని ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని" కోరారు.

సమావేశం ప్రారంభంలో "తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు." ఉద్యోగ, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాసంస్థలకు సంబంధించిన 23 తీర్మానాలను సమావేశంలో ఆమోదించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు పారుపల్లి నాగేశ్వరరావు తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న నగర, పట్టణ శివారు ప్రాంతాల్లో అవసరమైన మేరకు నూతన పాఠశాలలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాల్లో పేదల పిల్లలకు ఉచితంగా చదువునందించేందుకు వీలుగా ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సమావేశం తీర్మానించింది. ఈనెల 15న రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి, యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు అక్షయ్ కుమార్ దత్ మృతికి సమావేశ నివాళులర్పించింది. సమావేశంలో సీనియర్ నాయకులు బండి నరసింహారావు, నెల్లూరి వీరబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి వెంకన్న, షేక్ షమీ, వల్ల%శీ%కొండ రాంబాబు, ఎం.మహేష్, జిల్లా నాయకులు ఏ.సుధాకర్, ఎం.నరసయ్య, కె.గీత, కె.శ్రీకాంత్, డి.నాగేశ్వరరావు,వి.వి.రామారావు, పి.సురేష్, నిర్మలకుమారి, నాగూర్ వలి, కె.సతీష్, ఎన్.సుధాకర్ రావు, ఆర్.అరవింద్ కుమార్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు

## - పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఉన్నత విద్య అభ్యసించడం ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నత విద్యాభ్యాసనకు అడ్డంకి కాకూడదని ఆర్థిక వెసులు బాటు కలిగిన ప్రతీ ఒక్కరూ ఉత్తమ ప్రతిభ చూపే విద్యార్థులకు ఆర్థిక సాయం బందించడం అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదివారం గాంధీ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న నకిరికంటి లక్ష్మి ప్రియకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు నుంచి ఆర్థిక సాయం బందించారు. లక్ష్మి ప్రియ నీటిలో 319వ ర్యాంకు సాధించి వైద్య విద్య ప్రవేశానికి అర్హత సంపాదించింది. ఖమ్మం నగరానికి చెందిన లక్ష్మి ప్రియ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బంది కరంగా ఉంది. కనీస వసులుబాటు లేకపోవడంతో చారిటబుల్ ట్రస్టు నుంచి రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం లక్ష్మి ప్రియ విద్యా అవసరాలకు దన్నుగా నిలుస్తామని తెలియజేశారు. సీతారత్నం ట్రస్టు ఉత్తమ ప్రతిభ చూపే విద్యార్థులకు విద్యా వ్యాప్తికి విద్యాలయాలల్లో మౌలిక వసతుల కల్పనకు దన్నుగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి రాజ్యం, రాంమోహన్రావు, మురళికృష్ణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# వేడుకలా బేబీ షవర్ పార్టీ

## మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం ఆధ్వర్యంలో బేబీ షవర్ పార్టీ అదుర్స్..

- **ఘనంగా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం**
- **మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్ర వ్యవస్థాకులు డా.వీరేశ్వర్ బండ్లకు ఘన నివాళులు..**
- **ముఖ్య అతిథులుగా పలువురు ప్రముఖులు హాజరు..**
- **తరలివచ్చిన 300మందికి పైగా సంతానం పొందిన దంపతులు**













ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మందికి సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యం కలిగించి వేలాది కుటుంబాల్లో వెలుగులు పెంచిన ఖమ్మంలోని ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం మాతృశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన బేబీ షవర్ పార్టీ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తొలిత మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ బండ్ల వీరేశ్వర్ కు నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మంలోని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో టీవీ యాంకర్ శ్యామలచే బేబీ షవర్ పార్టీ సుమారు 300 మంది సంతానం పొందిన దంపతులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు గా క్లినికల్ ఎంబ్రీయలాజిస్ట్ డాక్టర్ రాజేష్, ఏబీసీ హాస్పటల్స్ డైరెక్టర్స్ డా. ఆనంద్, డా. భార్గవి, డా. గీత హాసంత, డా. వెంకట్, రాజేష్ పాల్గొన్నారు. మొదట హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ వీరేశ్వర్ బండ్ల కి నివాళులు అర్పించారు. ఖమ్మంలో జరిగిన బేబీ షవర్ పార్టీ మరియు హ్యాపీ పేరెంట్స్ కార్యక్రమం లో సుమారుగా 300 మంది పెషేంట్స్ వచ్చారు ఇంత మంచి కార్యం క్రమాన్ని ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. నీరజ, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా. నిర్మల నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా డా. నీరజ మేడం మాట్లడుతు గడిచిన ఎనిమిది సంవత్సరములో ఎన్నోవేల మంది సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యాన్ని మాతృశ్రీ ద్వారా అందిచడం జరిగింది అని తెలియచేశారు. మాతృశ్రీ లో సంతానం పొందిన దంపతులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు ఇబ్బంది పడ్డాము చాలా డబ్బు ఖర్చు అయింది చివరి ప్రయత్నం గా మాతృశ్రీ హాస్పటల్ కి వచ్చాము డా. నీరజని సంప్రదించాక మాకు సంతానం అందింది అని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ డా. నీరజ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అలాగే హైదరాబాద్ షాద్ నగర్ లో నూతన బ్రాంచ్ ని ఓపెన్ చేశారు. ఈ హ్యాపీ పేరెంట్స్ గ్రాండ్ పార్టీ లో డి ఎం ఓ లు భార్గవి, దీప్తి మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.